AWARENESS PROGRAMME ON

# ‘Stay away from Drugs- Realize your Dreams’

A Life Enlightenment skill program on “Stay away Drugs – Realize your dreams” is organized by NSS unit of KBN College in collaboration with Special Enforcement Bureau on 27.12.2022. The Resource Person is Sri T. Srinivasa Rao, Deputy Commissioner, Special Enforcement Bureau.

In his speech, the speaker motivated the students that the youth play a major role in building the nation. He advised the students not to fall in the trap of drugs and ruin their career. He said that the alumni of KBN College hold respectable positions in India and abroad and asked the students to take them as their inspiration for setting their goals. He said that the youth should have the strong mindset to overcome the bad friend circle and elaborated on the ill effects of drug addiction leading to family disruption.

Sri P. Srinivasa Rao, CI, SEB, Dr. V. Narayana Rao, Principal, Sri V. Seshagiri Rao, Program Officer, Sri D.Pavan Kumar, Sri N.Sambasiva Rao participated in the program.

# PHOTO GALLERY









ISO 9001:2015
NAAC 'A' GRADE CYCLE 3
KAKARAPARTI BHAVANARAYANA COLLEGE
(AUTONOMOUS)
Sponsored by S.K.P.V.V. Hindu High Schools' Committee, Kothapeta, Vijayawada - 520001
A College with Potential for Excellence (CPE), All India 92nd Rank in NIRF by MHRD (2017), Recognized as Band PERFORMER in ARIIA by Ministry of Education, Govt. of India
SKPVV
INSTITUTIONS
Educating the Community since 1907
Awareness Program on
STAY AWAY FROM DRUGS REALISE YOUR DREAMS
Toll Free No
14500
Organized by
NATIONAL SERVICE SCHEME &
SPECIAL ENFORCEMENT BUREAU - BHAVANI PURAM
SEB

ఆంధ్రజ్యోతి

రిపచింది, హెల్త్ అధికారులు శ్రదిప, ఇక్బాల హుస్సేన, శానిటరి ఇనస్పెక్టర్లు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసలై జీవితాన్ని పాడుచేసుకోవద్దు



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

**వన్‌టౌన్, డిసెంబరు 27:** మత్తుకు బానిసలయి జీవితాన్ని పాడుచేసుకోవద్దని ఏపీ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాల డిప్యూటీ కమిషనర్ టీ శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. కేబీఎన్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన యాంటీ డ్రగ్ డ్రైవ్ అంశంపై జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు సీఎం జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపట్టిందని తెలిపారు. జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ డి ప్రభాకరరావు, భవానీపురం ఎస్ఈబీ సీఐ పి. శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు తదితరులు సందేశాలు ఇచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వి.శేషగిరిరావు, డి.పవన్‌కుమార్, ఎన్.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


Date: 28/12/2022, Edition: NTR VIJAYAWADA(NTR VIJAYAWADA DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com


ఈనాడు
epaper.eenadu.net

## చెడు వ్యసనాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు


మాట్లాడుతున్న సెబ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, వేదికపై డీఎస్పీ ప్రభాకరరావు, సీఐ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ నారాయణరావు


హాజరైన విద్యార్థులు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు సూచించారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్, జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి చెందిన అనేక మంది ప్రపంచంలో అత్యున్నత స్థాయిలో, హోదాల్లో ఉన్నారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. అలా కాకుండా మాదక ద్రవ్యాలకు అలవాటు పడి, చెడు వ్యసనాలకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు కలిగించే ఏ పదార్థాన్ని కూడా రుచి చూద్దామనే భావనను పక్కన పెట్టాలని అన్నారు. ఒకసారి దానికి అలవాటు పడితే జీవితాంతం వదల్లేని పరిస్థితులు ఏర్పడతాయన్నారు. గంజాయి, మద్యం, సిగరెట్, గుట్కా వంటి మత్తు పదార్థాలపై యువత నడుం బిగించి సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డీఎస్పీ ప్రభాకరరావు మాట్లాడుతూ యువత మత్తుకు బానిసైతే కేవలం ఆ వ్యక్తి కాకుండా యావత్ సమాజానికి తీవ్రమైన నష్టం కలుగుతుందన్నారు. సదస్సులో ఎస్ఈబీ సీఐ పి. శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణరావు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు వీఎస్ రావు, పవన్‌కుమార్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


Date : 28/12/2022 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 06


సాక్షి

## డ్రగ్స్ రహిత రాష్ట్రమే లక్ష్యం

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో
డెప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు

**వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):** డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కృష్ణా, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల డెప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు చెప్పారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్‌ను శూన్యం చేసుకోవద్దని ఆయన విద్యార్థులకు హితవు పలికారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, ఏపీ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎన్టీఆర్ జిల్లా డివిజన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం 'యాంటీ డ్రగ్ డ్రైవ్' అంశంపై సదస్సు ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్యఅతిథి శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవ జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైందన్నారు. ఈ దశలో మత్తుకు అలవాటు పడితే ఆ జీవితం చెడుబాట పడుతుందన్నారు. మత్తు కలిగించే ఏ పదార్థాన్ని కూడా రుచి చూడాలని భావించవద్దని, ఒకసారి దానికి అలవాటు పడితే జీవితాంతం దానిని వదలలేని పరిస్థితులు ఏర్పడతాయన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా ఏఈఎస్ డి. ప్రభాకరరావు మాట్లాడుతూ యువత విద్యాభ్యాసాన్ని పూర్తి చేసి జీవితంలో స్థిరపడేందుకు అవసరమైన ఉపాధిని పొందాలన్నారు. ఆ దిశగా తమ ప్రయాణం కొనసాగాలని సూచించారు. ఎస్ఈబీ భవానీపురం సీఐ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి తప్పుడు అడుగులు వేసినా వారి జీవితం తీవ్రంగా ప్రభావితమవుతుందన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వి. శేషగిరిరావు, డి. పవన్‌కుమార్, ఎన్. సాంబశివరావు తదితరులు ప్రసంగించారు.



మాట్లాడుతున్న డీసీ శ్రీనివాసరావు


Date: 28/12/2022, Edition: Vijayawada(Vijayawada City), Page: 9
Source : https://epaper.sakshi.com/